

## అంతర్జాతీయ సదస్సుకు కమిషనర్ హాజరు

**ప్రజాశక్తి-నెల్లూరు**

మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్ జైపూర్ నగరంలో ఈనెల 3 నుంచి 5 తేదీ వరకు మూడు రోజులపాటు జరుగుతున్న ఏషియా పసిఫిక్ 3 ఆర్ అంతర్జాతీయ సదస్సులో కేంద్ర అర్బన్ అఫైర్స్ శాఖా మంత్రి మనోహర్ లాల్ కట్టర్ తో కలిసి నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ సోమవారం పాల్గొన్నారు.మొత్తం 38 దేశాల నుంచి ప్రతినిధులు సమావేశంలో పాల్గొని వ్యర్థాల నిర్వహణ అంశంపై వివిధ దేశాలలో చేపడుతున్న విధానాలను చర్చించనున్నారు.

జైపూర్ సదస్సుకు హాజరైన కమిషనర్ సూర్యతేజ

# రైతులు రోడ్డెక్కే పరిస్థితికి తీసుకురావద్దు

## ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వమే చొరవ చూపాలి - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**ప్రజాశక్తి-కోవూరు**

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి గింజా కొనుగోలు చేస్తామని ఆర్భాటంగా ఫ్లెక్సీలో చెప్పిందే తప్ప ఆచరణలో అది సాధ్యం కావడం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. కోవూరులోని పడుగుపాడు సహకార పరపతి సంఘంలో సోమవారం సాయంత్రం ఆయన రైతులతోనూ సొసైటీ సీఈఓ, తను ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్లో ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యాన్ని పుట్టి రూ.19,700 రూపాయలకు కొనాలని కేంద్రాలు తెరిచారు తప్ప అవి రైతులకు ఏమాత్రమూ ఉపయోగపడటం లేదన్నారు. కుంటి సాకులు చెప్పి మిల్లర్లు రైతులను బలి పశువులుచేస్తున్నారన్నారు. ప్రస్తుతం రైతులు తమ పండించిన ధాన్యాన్ని రూ.17వేలకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు రైతుకు పుట్టికి 2700 రూపాయలు నష్టం వస్తుందన్నారు. దీని వలన ఎకరాకు రైతుకు సుమారు. పదివేలు పైగా నష్టపోతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిబంధనలను సడలించి ఎగుమతులను ప్రోత్సహించాల్సిన పరిస్థితి ఉందన్నారు. బడ్జెట్లో 300 కోట్ల రూపాయలు వ్యవసాయనికి కేటాయించడం సరైంది కాదన్నారు. ఆరుగాలాలు కష్టించి పని చేసే రైతు తీరా తాము పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు అనేక కష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరకు తక్కువ కాకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులే రోడ్డు ఎక్కాల్సిన దుస్థితి వస్తుందన్నారు. ఆ పరిస్థితి రాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలను సడలించి కాగితాల రూపంలో కాకుండా వాస్తవ రూపంలో అవి అమలు చేసేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఎకరానికి రూ. 40 వేలు ఖర్చు అవుతుంటే పుట్టి ధాన్యం కేవలం రూ. 17 వేలకు మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా ఆయన రైతులతోనూ సొసైటీ సీఈఓలతోను ఈ ధరల విషయమై ప్రత్యేకంగా చర్చించారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని రైతుల పండించిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరను కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్య, వ్యకాస జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, జక్కా శేషమ్మ పాల్గొన్నారు.

సొసైటీ సిఇఓతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి . శ్రీనివాసరావు

## లింగ నిర్ధారణపై ప్రకటనలిస్తే చర్యలు

**ప్రజాశక్తి-నెల్లూరు** :లింగ నిర్ధారణ పై వాణిజ్య ప్రకటనలు ఇస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారిణి డాక్టరు వి. సుజాత హెచ్చరికలు చేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు ప్రోత్సహించేలా గోడ పత్రికలు, హోర్డింగులు పెట్టినా, వాణిజ్య ప్రకటనలు చేసినా పి సి- పిఎన్ డి టి చట్టము,1994 నిబంధనలు,1996 క్రింద స్కానింగ్ కేంద్రాల నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. జిల్లాలో లింగనిర్ధారణకు సంబంధించి అవకతవకలకు పాల్పడితే టోల్ ఫ్రీ నెం. 1800 425 3365 నెంబర్ కు తెలియజేయాలని సూచించారు.

## హోంగార్డులను బదిలీ చేయాలి

**ప్రజాశక్తి-నెల్లూరు** :ఎపికి చెందిన తెలంగాణలో పనిచేస్తున్నటువంటి హోంగార్డులను ఏపికి బదిలీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఎఐవైఎఫ్ నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ మున్న డిమాండ్ చేశారు. సోమవారం అడిషనల్ ఎస్పి సిహెచ్ సౌజన్యను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి .షేక్ మున్న మాట్లాడుతూ ఏపికి చెందిన వేలమంది హోంగార్డులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హోంగార్డులుగా సెలెక్ట్ అయి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలోనే ఉండి పోవాల్సి వచ్చిందన్నారు. వారు అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

## టిబి లేని గ్రామాలు వెల్లడి

**ప్రజాశక్తి- కందుకూరు** : ప్రధానమంత్రి టి బి ముక్త్ గ్రామాలుగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాచవరం పరిధిలోని కమ్మవారిపాలెం నరిశెట్టివారిపాలెం ఎంపిక చేశారు. టి బి కేసుల వివరాలు సోమవారం పరిశీలించడం జరిగింది. వైద్యాధికారి డాక్టర్ సి.హెచ్ రాకేష్ కుమార్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరముల నుండి ఒక టీబీ కేసు కూడా నమోదు కానందున ఆ రెండు గ్రామాలను టి బి ముక్త్ గ్రామాలుగా ఎంపికైనట్లు తెలిపారు. ల్యాబ్ సూపర్వైజర్ శివాజీ, ఎస్ టి ఎల్ ఎస్ కే.శ్రీమన్నారాయణ, హెల్త్ సూపర్వైజర్ యం. శ్రీనివాసరావు, సి హెచ్ ఓ పరంజ్యోతి ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దిష్టిబొమ్మల్లా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విమర్శ

**ప్రజాశక్తి-కోవూరు** : ధాన్యం కొనుగోళ్లు ఎక్కడ సక్రమంగా జరగడం లేదని దిష్టిబొమ్మల్లా ఉన్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు విమర్శించారు పట్టణంలోని శాంతినగర్లో ఉన్న పిఎసిఎస్‌లో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీటీలు రూ.19,700 రావాల్సి ఉంటే పుట్టికి రెండున్నర, మూడు వేలు తగ్గించి మిల్లర్లు అడ్డగోలుగా కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతులకు పెట్టుబడికూడా తిరిగి రావడం లేదన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు పెట్టి ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి ఆచరణలో మాత్రం చూపడం లేదన్నారు. అంతర్జాతీయ మార్కెట్టులో ధాన్యానికి డిమాండ్ ఉందన్నారు. రూ.300కోట్లు రైతుల స్థిరీకరణ నిధులు ఏ మూలకు వస్తాయని ప్రశ్నించారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. పుల్లయ్య, ఐద్వా నాయకురాలు జక్కా శేషమ్మ, జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య, బుజ్జయ్య, ఎస్కె బాబు, సురేష్, వెంకటేశ్వర్లు, చాన్‌బాషా, అప్రోజ్, సుబ్బారావు, ఇంతా శ్రీకాంత్‌రెడ్డి, పాల్గొన్నారు.

సొసైటీ వద్ద రైతులతో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు

## గిరిజనులకు పక్కా గృహాలు పంపిణీ చేయాలి : సిపిఎం

**ప్రజాశక్తి-నెల్లూరు** :స్థానిక 18,19 డివిజన్ ప్రాంతాలల్లో నివసిస్తున్న దళిత గిరిజన ప్రజలకు ప్రభుత్వం పక్కా భవనాలు నిర్మించి పంపిణీ చేయాలని ఆయా డివిజన్ల సిపిఎం శాఖ ఇన్‌ఛార్జి కట్టా సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక హరినావపురం 3వ వీధి ప్రాంతంలోని సచివాలయం ఎదుట 18,19 డివిజన్ల పరిధిలోని నిరుపేద గిరిజన ప్రజలతో ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ గడిచిన 15 రోజుల నుంచి సిపిఎం ఆధ్వర్యంలో 'ప్రజలతో మాట..మంచి' అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమయంలో కమ్యూ నిస్టుల పోరాటాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన పోరాటాలు, ఉద్యమాలు, సాధించిన విజయాలను వారి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు తమ దృష్టికి తీసుకొసుకోచ్చారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అవుతున్నప్పటికీ దళిత గిరిజన ప్రజలకు ప్రభుత్వం ఏ ఒక్క సదుపాయంకల్పించకపోవడం దారుణమన్నారు. రాజీవ్ గాంధీ కాలనీలో నివాసం ఉన్న గిరిజన ప్రజలు, సర్వేపల్లి కాలువ గట్టుమీద, వెంకటరెడ్డి కాలనీలో జీవనం సాగిస్తున్న నిరుపేద గిరిజనులు అనేక మౌలిక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. జిల్లా అధికార యంత్రాంగం స్పందించి సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సచివాలయ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. రూరల్ ఐద్వా అధ్యక్షురాలు వరలక్ష్మి, 18,19 డివిజన్ కార్యదర్శి టి.కుమార్,రవి, శ్రీనివాసులు, భద్రయ్య, జానకి,పెంచలమ్మ, సుజాత పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

వలేటివారిపాలెంలోని తహశీల్దార్ కార్యాలయం..

## సిమెంట్ రోడ్డు నిర్మించాలి

**ప్రజాశక్తి-కందుకూరు** :పట్టణంలోని కోటారెడ్డి నగర్ 9వ వార్డులో సిమెంట్ రోడ్డు నిర్మిం చాలని సోమవారం మున్సిపల్ కమిషనర్‌కి సిపిఐ నాయకులు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి మాల కొండయ్య సమస్యను వివరిం చారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, ఏఐటియు నియోజకవర్గ వై ఆనంద్ మోహన్, నాయకులు ద్రోణాదుల ఆదినారాయణ పాల్గొన్నారు.

## విఆర్ఒల చేతివాటం

**ప్రజాశక్తి -వలేటివారిపాలెం** :మండలంలోని గ్రామ సచివాలయాల్లో పనిచేసే విఆర్ఒలు చేతివాట ప్రదర్శిస్తున్నారని పలువురు ప్రజలు వాపోతున్నారు. మండలంలోని 15 గ్రామ సచివాలయంలో ఎనిమిది మంది విఆర్ఒఎలు ఉన్నారు ఒక్కో విఆర్ఒకు రెండు సచివాలయాలు బాధ్యతలు అప్పగించారు. విఆర్ఒలకు అడిగినంత ఇస్తేనే ఫైలు కదులుతుంది.. లేదంటే ఫైలు కదలదని చెప్పు కుంటున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే అది లేదు. ఇది లేదు అంటూ సవాలక్ష కొర్రీలు వేస్తున్నారని వాపోతున్నారు. భూముల ఆన్‌లైన్ మ్యూటేషన్, సన్న, చిన్నకారుల రైతులకు సర్టిఫికేట్ కావలన్నా విఆర్ఒలకు మూమూళ్ళు ముట్ట జెప్పాల్సిందేనని చెబుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి చేతివాటం ప్రదర్శిస్తున్న విఆర్ఒలకు చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు.

## ఆశ్రమంలో పెళ్లిరోజు వేడుకలు

**ప్రజాశక్తి-కందుకూరు** : శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరి వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా సోమవారం చక్కా చెన్నకేశవులు, నాగలక్ష్మి ,నీలిశెట్టి రాజారావు, రజినిల పెళ్లిరోజు సందర్భంగా వారి సహకారంతో పట్టణంలోని ఉన్న స్వర్ణ స్వయంకషి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలోని పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, చక్కా చెన్న కేశవులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కార్మికులు

## పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాశక్తి-కందుకూరు**

ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం హాస్పిటల్ ఎదురుగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎఐటియుసి మాజీ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడారు. గత మూడు సంవత్సరాల ఆరు నెలలుగా కాంట్రాక్టర్ కార్మికులకు చెల్లించాల్సిన ప్రావిడెంట్ ఫండ్ (పి ఎఫ్) చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. గత నాలుగు నెలల నుండి జీతాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న అధికారులు, కాంట్రాక్టర్ పట్టించు కోవడంలేదన్నారు. ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్ మాట్లాడారు. కార్మికుల సమస్యలకు పరిష్కారం చూడాలన్నారు.వెంకటరత్నం, ఖాజాబీ, చిన్నమ్మాయి, రాజు తదితర కార్మికుల పాల్గొన్నారు.

## గ్లౌజులు పంపిణీ

**ప్రజాశక్తి -గుడ్లూరు** :మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు అధ్యక్షతన సోమ వారం జరిగిన కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ కి రేడియం జాకెట్లు గ్లౌజులు బూట్లు పంపిణీ చేశారు. గుడ్లూరు సర్పంచి పాలకుర్తి శంకర్ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్** :గుడ్లూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శానిటేషన్ వర్కర్స్‌కు గ్లౌజులు, బూట్లు, రేడియం జాకెట్లు పంపిణీ చేశారు. ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వీటిని పంపిణీ చేశారు.

గ్లౌజులను పంపిణీ చేస్తున్న ఎంపిడిఒ

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు : కలెక్టర్

**ప్రజాశక్తి-నెల్లూరు**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై ప్రజలు అందిస్తున్న అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దష్టి సారించాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమ వారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు డిఆర్ఒ ఉదయభాస్కర్‌రావు, జెడ్‌పి సిఇవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

**డప్పు కళాకారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి**

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సుమారు 500 డప్పుకళాకారుల కుటుంబాలు నివసిస్తున్నాయని, తమకు కొత్తూరు నుంచి ఆమంచర్లలోపు ఎక్కడైనా డప్పుకళాకారుల కాలనీ ఏర్పాటుచేసి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డప్పుకళాకారులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

**మొత్తం 436 అర్జీలు**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 436 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 169, పోలీసు శాఖకు 61, మున్సిపల్‌శాఖకు సంబంధించి 36, సర్వేకు 36, పంచాయతీరాజ్‌శాఖకు 34, విద్యుత్ శాఖకు సంబంధించి 9 అర్జీలు అందాయి.

**ఎస్‌పి కార్యాలయంలో..**

ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో 85 ఫిర్యాదులు స్వీకరించామని ఎస్‌పి జి.కృష్ణకాంత్ తెలిపారు. అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య , నగర డిఎస్‌పి సింధు ప్రియ , ఎస్‌బి డిఎస్‌పి శ్రీనివాసరావు , లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌బి-2 సిఐ శ్రీనివాసరెడ్డి కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎస్‌పి

**కార్పొరేషన్ కార్యాలయంలో..**

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లనుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలకు నిర్దేశించిన గడువులోపు పరిష్కారం అందించాలని అధికారులను అదనపు కమిషనర్ వై.ఓ. నందన్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సి.పి పద్మజ, మేనేజర్ ఇనాయతుల్లా ఉన్నారు.

## సబ్ కలెక్టర్‌కు అంగన్‌వాడీ హెల్పర్లు వినతి

**ప్రజాశక్తి-కందుకూరు**

సాధికార సర్వేలో అంగన్‌వాడీ ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నెలకు రూ 12000 జీతం ఇస్తున్నట్లు నమోదు చేసిన దానిని రద్దు చేయాలని కోరుతూ సోమవారం కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకి,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో హెల్పర్లు వినతి పత్రం అందజేశారు. నాయకులు, బి. లక్ష్మి, కె శైలజ, కమతం అనురాధ, సుమ, ఎస్‌కె షాహిన మాట్లాడుతూ సాధికార సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులుగా మమ్మల్ని గుర్తించి నెలకు రూ 12000 జీతం ఇస్తునట్లు నమోదు చేయడం వల్ల హెల్పర్లుగా మేము తీవ్రంగా నష్టపోయామని సబ్ కలెక్టర్ దగ్గర ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ,ఎస్టీలకు ఉచిత కరెంటు అమలు కావడం లేదని, ఉచిత గ్యాస్, తల్లికి వందనం అమలు కావడం లేదన్నారు. మాలో చాలామందికి ఇళ్ల స్థలాలు లేవని, పక్కా గృహాలు లేవని తెలిపారు. సాధికార సర్వేలో నమోదు చేసిన అంశాలను రద్దు పరచాలని, లేకుంటే 12 వేల రూపాయల లెక్కన మాకు రావాల్సిన బకాయిలు వడ్డీలతో సహ చెల్లించాలని డిమాండ్ చేశారు. . సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జి వి బి కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు రోజువారి పనులకు వెళుతూ 500 రూపాయలకు తగ్గకుండా తెచ్చుకుంటున్నారని,ఉదయం నుండి సాయంత్రం వరకు ఇదే పనిలో ఉన్న హెల్పర్లకు మాత్రం 230 ఇవ్వడం దుర్మార్గమన్నారు. వెంటనే సాధికార సర్వేలో నమోదు చేసిన దాన్ని రద్దు చేయాలనిన్నారు.. ఉలవపాడు నుండి బి వరలక్ష్మి, కాకర్ల శైలజ, ఎస్కే షాహినా, లోకేశ్వరి, కోటేశ్వరి, బి థెరిసా, గుడ్లూరు నుండి సుమ, ప్రభావతి, ఎస్కే ఖజాబి, దయమ్మ, కందుకూరు నుండి కమతం అనురాధ, నాదెండ్ల అనిత, ఎస్.కె కరీ మా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దువ్వూరి జాన్ ఉన్నారు.

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

## పొగాకు బోర్డు ఇడి శ్రీధర్‌బాబుకు సన్మానం

**ప్రజాశక్తి-కందుకూరు :** గత ఏడేళ్లుగా పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు పొగాకు బోర్డులో వివిధ హోదాలలో పనిచేసి బదిలీ అవుతున్న సందర్భంగా కందుకూరు పొగాకు బోర్డు రైతుల ఆధ్వర్యంలో సోమవారం సన్మానం జరిగింది. పలువురు రైతులు, పొగాకు బోర్డు సిబ్బంది ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు చేసిన మంచి పనులను కొనియాడారు. అద్దంకి శ్రీధర్ బాబు రైతులకి గత 2 సంవత్సరాల కాలంలో ఎటువంటి పెనాల్టీ లేకుండా అధికంగా పండించిన పొగాకును అమ్మించుట ద్వారా దాదాపు రైతులకు 100 కోట్లు పైగా లాభం చేకూర్చారన్నారు. పొగాకు చూరను వేలం ప్రక్రియ ద్వారా అమ్మించి పొగాకు అమ్మకాలు రైతుల అకౌంట్లోకి 15 రోజుల నుండి 8 రోజులుకు తగ్గించి వారి అకౌంట్లోకి డబ్బు జమ చేసే విధంగా చర్యలు చేపట్టారు. పొగాకు రైతులకు కావాల్సిన ఇతర ఇన్పుట్స్ సకాలంలో అందించడం, రైతు బ్యారన్ ఇన్సూరెన్స్ 2 లక్షల నుండి 6 లక్షల వరకు, పర్సనల్ ఇన్సూరెన్స్ 1 లక్ష నుండి 5 లక్షల వరకు పెంచడం, వివిధ కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ పొగాకు రైతులకు సేవ చేసుకునే అవకాశం దొరికినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. పొగాకు రైతులు అందరూ గత ఏడేళ్లుగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి ఎం. లక్ష్మణరావు, వేలం నిర్వహణ అధికారి (ఆక్షన్స్) కే.వి. రామాంజనేయులు, కందుకూరు 1,2 వేలం నిర్వహణ అధికారులు ఎమ్.కిరణ్, బి. చంద్ర శేఖర్ , సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్లు శివ కుమార్ , రాజ్ గోపాల్ , పొగాకు బోర్డు సిబ్బంది, రైతు నాయకులు తాటికొండ రమణయ్య, గుండాల కొండ రెడ్డి, వడ్లమూడి రామకష్ణ, రైతులు ఉన్నారు.

మాట్లాడుతున్న పొగాకు బోర్డు ఈడి అద్దంకి శ్రీధర్ బాబు

మాట్లాడుతున్న దుగ్గిరాల అన్నపూర్ణమ్మ

## ప్రభుత్వమే ఆశాల నియామకం చేపట్టాలి

**ప్రజాశక్తి-నెల్లూరు** :గత ప్రభుత్వ హాయాంలో ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రభుత్వంతో నిర్వహించిన చర్చల్లో ఒప్పందాలకు సంబంధించిన జిఒలు తక్షణమే విడుదల చేయాలని, ఆశాల నియామకాన్ని ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6వ తేదిన విజయవాడలో నిర్వహించతలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి ఆశాల సమస్యలను, గత ప్రభుత్వం ఆశాలతో కుదుర్చుకున్న ఒప్పందాలకు సంబంధించి జిఒలు విడుదల చేయాలని కోరితే అవి చాలా చిన్న కొర్కెలని వాటిని అమలు చేస్తామని హామీ ఇచ్చార న్నారు. 10 నెలలు పూర్తి కావస్తున్నా ఆశాల గురించి ఆలోచన చేసిన పాపాన పోలేద న్నారు.ఈ నేపథ్యంలో 6న విజయవాడలో ధర్నా చేసేందుకు సిద్ధపడు తున్న తరుణంలో ఆశాలకు వరాల జల్లు అంటూ నిన్నటి రోజున పత్రికా ప్రకటన చేశారన్నారు. ఆశాల వయోపరిమితి 62కు పెంచడం,మెటర్నిటి సెలవులు, 30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి గ్రాడ్యుయేటీ ప్రకటించారని, వీటిని తాము స్వాగతిస్తు న్నామన్నారు. అయితే మెటర్నీటీ సెలవులతోపాటు ఆశాలకు సెలవులు పెట్టుకొనే అవకాశం కల్పిం చాలన్నారు. శాలు చనిపోయిన సమయంలో మట్టి ఖర్చులకు నగదు అందజే యాలన్నారు. పనిభద్రత కల్పించాల న్నారు.గ్రామ కమిటీలు ఆశాలు నియమించకుండా ప్రభుత్వమే నియమించేదిశగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, కోశాధికారి మధుసూ ధనమ్మ ఉన్నారు.

## వీధి దీపాలకు మరమ్మతులు

**ప్రజాశక్తి-కందుకూరు :** కందుకూరు మండలం కోవూరు పంచాయతీలో వీధి దీపాలకు మరమ్మ త్తులు చేయించినట్లు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. సోమవారం మండలంలోని కోవూరు పంచాయతీలో సర్పంచ్ మాధవరావు ఆధ్వర్యంలో వీధిలైట్లకు మరమ్మతులు చేయించారు. మాధవరావు మాట్లాడుతూ వీధి దీపాలు మరమ్మతులకు గురై వీధి దీపాలు వెలగడం లేదని గుర్తించడం జరిగిందన్నారు. సర్పంచ్ పర్య వేక్షణలో విద్యుత్ సిబ్బంది మరమ్మతులు చేశారు. పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.



మరమ్మతులు చేపిస్తున్న సర్పంచ్ ఆవుల మాధవరావు

## ఆర్ఒ ప్లాంట్‌కు మరమ్మతులు చేయాలి

**ప్రజాశక్తి-కందుకూరు**

వలేటివారిపాలెం మండలం, నలదలపూరు దళిత కాలనీలో గత నెలలో చెడిపోయిన మంచినీటి ఆర్.ఓ ప్లాంట్‌కు మరమ్మతులు చేసి వినియోగంలోకి తెచ్చి దళితులందరికీ మంచినీళ్లు అందించాలని సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు సోమవారం గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జీవీబీ కుమార్, దువ్వూరి జాన్‌లు వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ మాట్లాడుతూ మంచినీటి ఆర్ఒ ప్లాంట్ చెడిపోయి నెలరోజులు దాటిన ప్పటికీ ఈ విషయంపై అర్జీ ఇచ్చి ఫిర్యాదు చేసినా,దానిని పట్టించు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి ఉట్లపల్లి వెంకటేశ్వర్లు పై చర్య తీసుకోవాలని కోరారు.



సబ్ కలెక్టర్ శ్రీపూజకి వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

## బాధితురాలికి ఆర్థికసాయం అందజేత

**ప్రజాశక్తి-కావలి**

గత నాలుగేళ్లుగా 'సిస్టమిక్ లూపస్ ఎరిథమేటిస్' అనే రక్తకణాలు నిర్జీవమయ్యే అరుదైన వ్యాధితో పీడింపబడుతూ ప్రస్తుతం కావలి విట్స్‌లో బీటెక్ మొదటి సంవత్సరంలో ఉన్న వేముల.ధనమ్మ, మాల్యాద్రి దంపతుల రెండవ కుమార్తె లక్ష్మీ తిరుపతమ్మకు ఆర్థికసాయం అందజేశారు. సహృదయం గల దాతలుగా, మానవతావాదులుగా తమ విజ్ఞప్తికి ప్రతిస్పందించి, ఫోన్‌పే ద్వారా తమకు చెల్లించిన మొత్తం రూ.66వేలను కావలి ఉమెన్ ఫోర్స్, కలయిక విజ్ఞాన కేంద్రం, జమయాతే ఇస్లామి ఇ హింద్ ప్రతినిధులు సి.శారద, జి.లావణ్య, జి.రాంప్రసాద్, ఫాతిమా, నూర్జహాన్ తదితరులు సోమవారం ప్రజావిజ్ఞప్తుల పరిష్కార వేదికలో కావలి ఆర్‌డిఒ ద్వారా బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో తెలివితేటలు ఉన్న పేదింటి బిడ్డ, తిరుపతమ్మకు సోకిన కోటి మందిలో ఒకరికి వచ్చే అరుదైన ప్రాణాంతక వ్యాధి "సిస్టమిక్ లూపస్ ఎరిథమేటిస్" గురించి, టిఫిన్ అంగడి నడుపుకుంటూ జీవించే ఆమె తల్లిదండ్రులు ఆర్థిక దుస్థితి గురించి తెల్సిన తాము, తిరుపతమ్మ ఇంటికి వెళ్లి, పరామర్శించి, వివరాలు సేకరించి, పత్రికా ముఖంగా సోషల్ మీడియా ముఖంగా ఆర్థికసాయం చేసి తిరుపతమ్మను బతికించాలని చేసిన విజ్ఞప్తికి ప్రతిస్పందించిన సహృదయులు తమకు పంపిన రూ.40,500లకు తోబాటు తిరుపతమ్మకు ఫోన్ పే, ద్వారా పంపిన 17500 జమయాతే ఇస్లామి ఇ హింద్ సంస్థ ఇచ్చిన రూ17వేలు కలిపి రూ.66వేలను ఆర్‌డిఒ చేత తిరుపతమ్మకు ఇచ్చామన్నారు. ఇది కేవలం ఐదు నెలల చికిత్స - మందుల కోసమే సరిపోతుందని, దీర్ఘకాలకమైన ఈ వ్యాధి చికిత్సను ప్రభుత్వం ఉచితంగా ఏదైనా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వైద్యం చేసేలా సిఫార్సు చేసి, నెలనెలా తిరుపతమ్మ బలవర్ధక ఆహారం కోసం పెన్షన్ మంజూరు చేయించమని ఆర్‌డిఒకు విజ్ఞప్తి చేశామని, తిరుపతమ్మ చేత ఆర్‌డిఒకు అర్జీ కూడా ఇప్పించామని, తప్పకుండా సహాయం అందేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఆర్‌డిఒ హామీనిచ్చారని తెలియజేశారు. తమ విజ్ఞప్తికి స్పందించి లక్ష్మి తిరుపతమ్మ వైద్యం కోసం తమకు వీలైనంత ఆర్థికసాయం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

మాట్లాడుతున్న మండల పరిషత్ అధికారి శ్రీదేవి

## చెత్త నుంచి సంపద తయారీపై శిక్షణ

**ప్రజాశక్తి-కావలి**

కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె గ్రామపంచాయతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో వలేటివారిపాలెం మండలం పంచాయతీ కార్యదర్శులకు, హరిత రాయబారులకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామంలో ప్రతిఇంటి నుండి చెత్తను ఏవిధంగా సేకరించాలి.. సేకరించిన చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో ఏ విధంగా వేరు చేసి దానిని కంపోస్ట్ ఎరువుగా మార్చాలి.. దానిని అమ్మడం ద్వారా గ్రామపంచాయతీకి అదనపు వనరులను ఏ విధంగా సమకూర్చుకోవచ్చు.. అనేదాన్ని గురించి వివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి సి.హెచ్.శ్రీదేవి, ఇన్‌ఛార్జి విస్తరణాధికారి సమద్, వలేటివారిపాలెం ఎంపిడిఒ నరేంద్ర దేవ్, విస్తరణాధికారి, పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులు, మన్నంగిదిన్నె పంచాయతీ సెక్రటరీ గీత, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-బిట్రగుంట :** బోగోలు పంచాయతీకి సంబంధించిన చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రంలో సోమవారం ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో చెత్త నుండి సంపద తయారు చేసే కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గృహాల నుండి చెత్తను సేకరించడం, తడి చెత్త, పొడి చెత్త వేరుచేయడం, నాడెప్ తొట్లలో కంపోస్టు తయారీ, వర్మీ కంపోస్టు తయారీ, పశు పక్ష్యాదుల దహనవాటిక నిర్వహణతో పాటుగా గ్రీనరీ పెంచే విధానం గురించి శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో దగదర్తి విస్తరణ అధికారి శ్రీ చెంచమ్మ, బోగోలు ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, దగదర్తి మండలం పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్ గార్డ్స్, బోగోలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అకౌంట్ ఎగ్జిక్యూటివ్స్‌కు శిక్షణ

**ప్రజాశక్తి-కావలి**

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి వారి ఆధ్వర్యంలో కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ కాలేజీలో అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్స్‌కు 6వ తేదీ నుండి ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్, ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కాల పరిమితి మూడు నెలలు ఇస్తారని, ఈ శిక్షణలో చేర బోవు విద్యార్థులకు కనీస వయసు 18 సంవత్సరాలు గరిష్ట వయసు, 35సంవత్సరాలలోపు ఉండాలన్నారు. వీరి విద్య అర్హతలు టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్, డిగ్రీ, కనీస విద్యార్హత టెన్త్ తప్పనిసరిగా పాసై ఉండాలన్నారు. ఈ శిక్షణ రిజిస్ట్రేషన్ చేసుకునేవారు వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ 6301543185 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## 50శాతం రాయితీ



**ప్రజాశక్తి-సంగం**

విద్యుత్తు వినియోగదారులు తాము వాడుతున్న అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఏపి విద్యుత్తు నియంత్రణ మండలి 50శాతం రాయితీ ఇస్తున్నట్లు విద్యుత్తు శాఖ ఎఇ ఉడతా మన్నదరావు పేర్కొన్నారు. సంగంలోని విద్యుత్తు సబ్ స్టేషన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పాత సర్వీసులు వాడుతున్న వినియోగదారులు, ప్రస్తుతం వినియోగిస్తున్న విద్యుత్తు పెరిగి ఉంటుందని దానిని క్రమబద్ధీకరణకు అవకాశం ఉందని తెలిపారు. కిలో వాట్‌కు డెవలప్‌మెంట్ ఛార్జీలు రూ.2వేలు కట్టాల్సిన దానిని 50శాతం రాయితీతో రూ.1000 చెల్లిస్తే సరిపోతుందని, సెక్యూరిటీ డిపాజిట్ రూ.200 మార్పు ఉండదని వివరించారు. మార్చి 1 నుంచి జూన్ 30వ తేదీ వరకు అవకాశం ఉందని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రత్యేక పూజలు

**ప్రజాశక్తి-జలదంకి**

మండలం లోని అన్నవరం గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం ఆలయ ద్వితీయ వార్షికోత్సవం పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు భరత్‌కుమార్ స్వామి ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వహణ బాధ్యులు గ్రామానికి చెందిన అల్లి ప్రసాద్, ప్రశాంతి దంపతుల ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. రుత్వికులు కలిగిరి మండలం తెల్లపాడు గ్రామానికి చెందిన నారాయణం వెంకటరమణ స్వామి పర్యవేక్షణలో పండితులు విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, స్వామివారికి విశేష అభిషేకం నిర్వహించారు. తదుపరి విశేష అగ్ని ప్రతిష్టాపన మూర్తి హెూమం, విశేష హోమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ఉభయ దాతలుగా పూనూరు మాలకొండారెడ్డి, శ్రీవాణి, అల్లి శ్రీనివాసులు దంపతులు, అల్లి శ్రీనివాసులు, సుజాత, పూనూరు రామకృష్ణారెడ్డి, దేవరపల్లి చినపేరారెడ్డి, మన్నేపల్లి తిరుమల, కర్రం తిరుపాల్రెడ్డి, మలిశెట్టి మహేంద్రలు వ్యవహరించారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాలు

**ప్రజాశక్తి-కావలి**

ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఏదైనా సాధించవచ్చని, ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి పట్టణం వాయునందన ప్రెస్ రోడ్‌లో ఐఎఎస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 20వ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎంఎల్ఎ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డిని కళాశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లురెడ్డి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతోటి సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి కూడా తమ తల్లిదండ్రుల కష్టాలను గుర్తించి, ఒక లక్ష్యంతో కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే

విద్యార్థినికి మెమొంటో అందజేస్తున్న ఎంఎల్ఎ

ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చన్నారు. ఉన్నతస్థాయిలో ఉన్నప్పుడే తల్లిదండ్రులు గురువులు సంతోషం వ్యక్తం చేస్తారన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు అన్ని విధాల టెక్నాలజీతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. తాను కూడా ఒక నిరుపేద కుటుంబానికి చెందిన వాడిని నేలపై కూర్చొని తల్లిదండ్రుల కష్టాలను గుర్తించి ఇష్టంతో చదివాను కాబట్టి ఈరోజు కావలి ఎంఎల్ఎగా సేవ చేసుకుంటున్నానన్నారు. విద్యార్థులు సాంకేతికపరంగా మంచి విజ్ఞానాన్ని సంపాదించుకొని దేశాన్ని సాంకేతిక రంగంలో ముందు వరుసలో నిలిపి ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని, ప్రతి విద్యార్థి జీవితంలో ఒక మంచి మిత్రుని ఎన్నుకోవాలన్నారు. చీకట్లోనే కాంతిని, నష్టాల్లోనే లాభాన్ని కష్టాల్లోనే సుఖాన్ని అవమానాల్లోనే సన్మానాన్ని, ఓటమిలోనే గెలుపుని సాధించాలి రాబోవు రోజుల్లో కావలి నియోజక వర్గానికి అనేక భారీ పరిశ్రమలను తీసుకొని వచ్చి కావలి ని ఆంధ్రప్రదేలో ప్రముఖ పారిశ్రామిక వాడగ తీర్చిదిద్దుతానని చెప్పాడు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఎం.వెంకటేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు,నాయకులు పాల్గొన్నారు.

# మా భూముల జోలికి రావద్దు..

### సిపిఎం ఆధ్వర్యంలో ఆర్‌డిఒకు రైతులు వినతిపత్రం అందజేత

**ప్రజాశక్తి-కావలి**

బిపిసిఎల్, సోలార్ కంపెనీలు పెట్టే సందర్భంలో ఆనెమడుగు గ్రామ ప్రాంతాల్లోని రైతులకు చెందిన భూములు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించిందని, తమ భూములు తీసుకుని తమజీవనోపాధి పోగొట్టవద్దని కోరుతూ మండలంలోని ఆనెమడుగు ప్రాంత రైతులు సిపిఎం ఆధ్వర్యంలో కావలి ఆర్.డి.ఒ.ను కోరారు. ఈ మేరకు సోమవారం కావలి ఆర్‌డిఒ ఎం.సన్నీవంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ ప్రభుత్వం పరిశ్రమల కోసం రైతుల భూములు తీసుకుని, వాళ్ల పొట్ట కొట్టొద్దని కోరారు. తమకు ఉన్న భూములు ప్రభుత్వానికిచ్చేస్తే, వాళ్లకు బతుకు దెరువు పోతుందని, అందుకు రైతులు సిద్ధంగా

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

లేరని తెలిపారు. కనుక రైతులభూముల జోలికి రావద్దని ఆర్‌డిఒకు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కావలి మండల కార్యదర్శి మారుపూడి రాధాకృష్ణ, కె.వి.పి.ఎస్. నాయకులు కె.జాన్, ఆనెమడుగు గ్రామ రైతులు కొనంకి రవీంద్ర, గుడిపల్లి వెంకట్రావు, చిలకా చెంచయ్య, ఎం.మీరయ్య, కె.శ్రీనివాసులురెడ్డి, కె.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అధ్యక్షురాలిగా అరుణమ్మ తొలగింపు

**ప్రజాశక్తి-వింజమూరు**

వింజమూరు మండల ఆశావర్కర్ల యూనియన్ అధ్యక్షురాలిగా అరుణమ్మ ను తొలగించామని సిఐటియు మండల కమిటీ తెలిపారు. ఈ మధ్యకాలంలో అరుణమ్మ సిఐటియు కమిటీకి వ్యతిరేకంగా మాట్లాడడం అవగాహన లేకుండా కార్యకలాపాల్లో పాలుపంచుకోవడం ఆశావర్కర్లకు వ్యతిరేకంగా.. ఇబ్బందికరంగా.. మాట్లాడడం జరుగుతున్న విషయం సిఐటియు మండల కమిటీకి తెలియజేశారు. మండల కమిటీ అన్ని విషయాలు ఆలోచించి మండల కమిటీ యూనియన్‌కు సిఐటియుకు వ్యతిరేక కార్యకలాపాలలో పాలు పంచుకోవడం వల్ల ఆమెను ఆశావర్కర్ల యూనియన్ అధ్యక్షురాలిగా తొలగించామని మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు జి కామాక్షయ్య, అధ్యక్ష కార్యదర్శులు తిరుమలయ్య, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు

**- ప్రజాశక్తి వార్తకు స్పందన**

**ప్రజాశక్తి-ఎఎస్‌పేట**

మండలంలో ప్రభుత్వ పర్మిట్ ఉన్న మద్యం షాపులు మినహా ఇతర ఏ బెల్ట్‌షాపులు నిర్వహించినా చర్యలు తప్పవని ఆత్మకూర్ ఎక్సైజ్ సిఐ రమణమ్మ హెచ్చరించారు. మండలంలోని మండల హెడ్‌క్వార్టర్‌లో, ఇతర గ్రామాలలో, బెల్ట్‌షాపులను నియంత్రించాలి అని ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన వార్తకు ఆమె స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఏర్పాటు చేసిన మూడు మద్యం దుకాణాలు తప్ప, ఇంకెక్కడా ఎలాంటి బెల్టు షాపులు ఏర్పాటుకు పరిమిషన్లు ఇవ్వలేదని, ఎవరైనా అలా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసుకొని మద్యం అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపైన కేసులు పెడతామని తెలియజేశారు. గ్రామాల్లో ఎక్కడైనా మద్యం అమ్ముతూ ఉంటే అక్కడ స్థానికంగా ఉండే నాయకులు, యువకులు నెంబరు 9440902525కు కాల్ చేసి సమాచారం తెలియజేస్తే వెంటనే వచ్చి అరెస్ట్ చేస్తామని తెలియజేశారు.

## సాగుదారులకు పట్టాలివ్వాలి

**ప్రజాశక్తి-నెల్లూరు**

నెల్లూరు రూరల్ మండలంలోని మట్టెంపాడు గ్రామంలో ఈనాం భూములను సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని కోరుతూ నెల్లూరు నెల్లూరు సిపిఎం నెల్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్ మాట్లాడుతూ ఎలాంటి హక్కులు లేక పోయినా, రాచమల్లు రమేష్ అనే వ్యక్తి మట్టెంపాడు గ్రామంలో 15ఎకరాల చుట్టూ సోలార్ ఫెన్సింగ్ వేసి మామిడి మొక్కలు నాటి ఉన్నాడని, గ్రామస్తులు అడిగినా లెక్కచేయకుండా మరోచోట 20 ఎకరాల చుట్టూ చదును చేసి ఫెన్సింగ్ వేసేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. కాబట్టి ఫేక్ పట్టాలను సృష్టించి రమేష్ వేసిన ఫెన్సింగ్‌ను

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

వెంటనే తొలగించి అక్కడ సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు గుడి రవీంద్ర, గుంటి నాగరాజు, శ్రీపతి వెంకయ్య, శ్రీపతి దయాకర్, ఎన్‌వి రమణయ్య, కేశం హరి, కవిలి.సురేష్, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా చికెన్‌వ్యర్థాల తరలింపు

**ప్రజాశక్తి-ఎఎసపేట**

ఎఎస్‌పేటలో పలు చికెన్‌షాపుల నుంచి చికెన్ వ్యర్థాలను అనేకమంది వ్యాన్లతో ఇష్టారాజ్యంగా తరలిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చికెన్ విక్రయ షాపులు ఎక్కువగా ఉన్నాయని ఇక్కడి నుంచి ఎక్కువగా చికెన్ వ్యర్థాలు తరలిపోతూ ఉంటాయని, వీటిని ఎక్కడ చెరువులలో చేపలకు ఆహారంగా కలుపుతున్నారో అర్థం కావడం లేదని,

చికెన్ వ్యర్థాలను తరలిస్తున్న వ్యాను

అవి చేపలకు పెట్టడం వల్ల ఆ చేపలకు కూడా జబ్బులు వచ్చే అవకాశం ఉందని, ఆ చేపలను తింటే ఎక్కడ ఆరోగ్యం దెబ్బతింటుందోనని, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కావున ఈ విషయాన్ని ఉన్నతాధికారులు గుర్తించి వీటికి సరైన, ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని, ఆ చికెన్ వేస్టేజీని ప్రభుత్వం వారి ఏం చేయాలో ఆలోచించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు వాపోయారు.

## నేడు జాబ్‌మేళా

**ప్రజాశక్తి-కావలి**

ఎపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీసు, సీడాప్ సంయుక్తంగా మంగళవారం కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఉదయం జాబ్‌మేళా చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ జాబ్‌మేళాలో మెడ్ ప్లస్, రిలయన్స్ రిటైల్ లిమిటెడ్, కాల్మన్ సర్వీసెస్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. కావున నిరుద్యోగ యువత అందరూ ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఈ సదవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎపి ఎస్.ఎస్.డి.సి. జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ అబ్దుల్ ఖయ్యుం, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వినయ్‌కుమార్, విఎస్‌యు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ వీరారెడ్డిలు తెలియజేశారు. కావున జిల్లాలో ఉన్న ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ (ఏదయినా), ఐటిఐ, డిప్లొమా బీటెక్ చదివిన నిరుద్యోగ యువత అందరు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు న్నారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొనే వారు ఆధార్ కార్డ్ జెరాక్స్, బయో డేటా / బయోడేటాను తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 6301543185, 7286822789లను సంప్రదించాలన్నారు.

## ఉచిత కంటి వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి-విడవలూరు**

మండల పరిధిలోని వావిళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా అందజేయడం జరిగిందని కళాశాల ప్రధానోపాధ్యాయులు చెంచు రామయ్య తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు ఉచితంగా ఇచ్చినందుకు వారికి కళాశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**ప్రజాశక్తి-సంగం**

స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు తొలి రోజు 9 గంటలకు ప్రారంభమై 12 గంటలకు ప్రశాంతంగా ముగిశాయి. విద్యార్థులు అర్ధగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకుని గదుల నంబర్లు చూసుకుని, పరీక్షా కేంద్రంలోకి వెళ్లారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకుండా పోలీసులు, పాఠశాల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. ఎస్ఐ రాజేష్ పరీక్షా కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నగదు జమపై హర్షం

**ప్రజాశక్తి-సంగం**

సంగం సొసైటీలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తోలిన 24 గంటల్లో రైతు ఖాతాలోకి నగదు జమ చేయడంపై రైతు కంటాబత్తిన శ్రీహరి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సంగం సొసైటీలో కూటమి నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. 24 గంటల్లో అకౌంట్‌లోకి నగదు జమ చేసినందుకు సిఎం చంద్రబాబు నాయుడుకు, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి, జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సహకార సిబ్బంది ఎటువంటి సమస్యలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేశారని తెలిపారు. రైతులు తప్పనిసరిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, సంగం సాగునీటి సంఘం అధ్యక్షుడు షేక్ బాబు, టిడిపి నాయకులు పిట్టు పట్టాభిరామిరెడ్డి, సొసైటీ సిఇఒ దస్తగిరి పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని అర్జీల వెల్లువ..

ఆత్మకూరులో..

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

ప్రజాసమస్యల పరిష్కారవేదికలో ప్రజలు అందజేసే వినతులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత వ్యవధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ తహశీల్దారు శాంతిస్వరూప్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు నాలుగు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. వాటిని సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రతి సోమవారం ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం జరుగుతుందని వివరించారు. అర్జీ సమర్పించిన వారికి రసీదు అందచేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, అధికారులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో...

**ప్రజాశక్తి-ఉదయగిరి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సోమవారం అందే ప్రతి సమస్యకు పరిష్కారం వెంటనే దొరుకుతుందని తహశీల్దార్ ఎం.సుభద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రతి సోమవారం మండలస్థాయి అధికారుల సమక్షంలో ప్రజావిజ్ఞప్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు రైతులు భూ ఇతర సమస్యల పరిష్కారం కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా దరఖాస్తు చేసుకొని తగిన రశీదు పొందాలన్నారు. నిర్ణీతకాల వ్యవధిలో సమస్యలను పరిష్కరించడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందుగా పలు సమస్యలపై మండల అభివృద్ధి అధికారి అప్పాజీతో అర్జీలను స్వీకరించారు.



ఇందుకూరుపేటలో..

**ప్రజాశక్తి-ఇందుకూరుపేట :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు తమ సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవచ్చని తహశీల్దారు కృష్ణప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అర్జీదారులు తమ సమస్యలను అర్జీల రూపంలో అధికారులకు అందజేశారు. అనంతరం తహశీల్దారు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల అధికారులంతా మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలుపరిష్కరించేందుకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఏ శాఖకు సంబంధించిన సమస్యలైన ప్రజలు ఈ కార్యక్రమాల ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ఒకవేళ సమస్యలు పెద్దవైతే జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎఒ రఘునాథరెడ్డి, మండల సర్వేయర్ హరినాథ్ రెడ్డి, ఎంఇఒ సునీల్, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎఎస్‌పేటలో..

**ప్రజాశక్తి-ఎఎస్‌పేట :** స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు శ్రీరామకష్ణ ఆధ్వర్యంలో ప్రజా విజ్ఞప్తుల దినం అర్జీలు స్వల్పంగా నమోదయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమం సందర్భంగా మండల అభివృద్ధి అధికారిని పి.ప్రసన్నకుమారి, ఇతర శాఖల అధికారులు హాజరయ్యారని, రైతులకు పొలాలలో పంటల పనులు ఎక్కువగా ఉండటం వల్ల, గ్రీవెన్స్ డే కార్యక్రమంలో చాలా తక్కువ మంది హాజరయ్యారని, కేవలం నాలుగు అర్జీలే వచ్చాయని తెలిపారు. అవి ఆధార్ లింకు కోసం ఒకటి, వన్‌బి అడంగల్ వరకు రెండు అర్జీలు, అన్ మ్యారీడ్ సర్టిఫికెట్ కోసం ఒక అర్జీ నమోదైందని, ఆ నాలుగింటిలో మూడు అర్జీలు అప్పటికప్పుడే పరిష్కారం చేశామని, ఒక అర్జీని పిజిఆర్ఎస్‌లో నమోదు చేసి రసీదు ఇచ్చి నిర్ణీత సమయంలో పరిష్కరిస్తామని తెలియజేశారు.

**ప్రజాశక్తి-విడవలూరు :** మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమానికి ఏడు అర్జీలు పలు సమస్యలపై వచ్చాయని తమశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఉన్నత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు, సలహాలు తెలియజేశారని తెలిపారు.

సంగంలో..

**ప్రజాశక్తి-సంగం** స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ షాలెట్ సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు రకాల సమస్యలపై వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులకు తెలియజేసి సమస్యలకు పరిష్కారం మార్గం చూపుతామని అర్జీదారులకు తెలియజేశారు. మండల ప్రజలు ప్రతి సమస్యను కలెక్టర్ కార్యాలయానికి తీసుకెళ్లకుండా మండల కార్యాలయాల్లో ప్రజాసమస్యల పరిష్కార వేదికలోనే అర్జీలు ఇవ్వాలని సూచించారు. ప్రతి సమస్యకు మండల స్థాయిలో పరిష్కారం చూపుతామని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి వరప్రసాద్, ఎంఇఒ-2 మల్లయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

**ప్రజాశక్తి - ఉదయగిరి**

సబ్ ట్రెజరీ పరిధిలో 35 మంది పెన్షన్‌దారులు 10వ తేదీ లోపు తమ లైఫ్ సర్టిఫికెట్లను అందజేయాలని, లేనిపక్షంలో మార్చిలో పెన్షన్ ఆగిపోతుందని సబ్‌ట్రెజరీ అధికారి వై.దయాకర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ సబ్ ట్రెజరీ పరిధిలో మొత్తం 664మంది పింఛన్‌దారులు ఉన్నారని, ఇప్పటివరకు 629మంది మాత్రమే తమ లైఫ్ సర్టిఫికెట్లు అందజేశారని, మిగిలిన 35మంది కూడా త్వరితగతిన అందజేయాలన్నారు. అలాగే వింజమూరు సబ్ ట్రెజరీ పరిధిలో 339 మంది ఉన్నారని 321మంది సర్టిఫికెట్లను అందజేశారని ఇంకా 18మంది పెన్షన్ దారులు అందజే యాల్సి ఉందన్నారు. ఇప్పటికే సిబ్బందితో లైఫ్ సర్టిఫికెట్ అందజేయని పెన్షన్ దారులకు సమాచారం అందజేశామని ఫిబ్రవరి 28వ తేదీలోగా చివరి తేదీ

మాట్లాడుతున్న సబ్ ట్రెజరీ దయాకర్

ముగిసిందన్నారు. మార్చి 10లోగా లైఫ్ సర్టిఫికెట్ అందజేయని వారికి వారివారి ఖాతాలో పింఛన్ నిధులు మంజూరు కావాలన్నారు. ముఖ్యంగా పింఛన్‌దారులు మార్చి నెలలో పెన్షన్ పొందాలంటే జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా గానీ, ఎస్‌టిఒ కార్యాలయానికి వచ్చి లైఫ్ సర్టిఫికెట్లను అందజేయాలని ఆయన కోరారు.

## రైతులు నిండా మునిగిపోయారు..

**ప్రజాశక్తి-కోవూరు**

కోవూరు మండలం పాటూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలనకు వ్యవసాయ శాఖ జేడీ సత్యవాణి సోమవారం వెళ్లారు.. ఈ సందర్భంగా రైతులతో సమావేశం ఏర్పాటుచేశారు. తేమశాతం గురించి తెలియజేయగానే రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మీశెట్టి శీనయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల గురించి మూడునెలల నుంచి ఎమ్మెల్యేకు చెప్పాం. ప్రస్తుతం గ్రామంలో 30 శాతం కోతలు పూర్తయ్యాయి. ధాన్యం ఆరబోయమంటే పట్టలు లేవు. వర్షం వస్తే ఏమి చేయాలని ప్రశ్నించారు. ప్రస్తుతం దళారులు 15,200కి ధాన్యం కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు మీటింగ్ పెట్టి ప్రభుత్వ మద్దతుధర రావాలంటే తేమశాతం వస్తేనే కొలుస్తామన్నారు. ఇదేం సమాధానం. ఐదునెలలు వారివేస్తే ఇప్పటికీ సక్రమంగా కొనుగోళ్లకు చర్యలు లేవంటే ఏం చేయాలి. రూ. 15 వేలు జీతగాళ్లకు ఫ్యాను, ఏసీలిస్తున్నారు. కష్టపడే రైతుకు మాత్రం ఏమీ లేదు. నేను తెలుగుదేశం పార్టీ. రైతులం నిండా మునిగిపోతున్నాం. గత సీజన్లో నాలుగు పుట్లు దిగుబడి వస్తే ఇప్పుడు మూడు పుట్లు మాత్రమే దిగుబడి వచ్చింది. గత సీజన్లో లో పుట్టి రూ 24వేలకు ధాన్యం అమ్మాము ఇప్పుడు పుట్టి రూ.15,200కి అమ్ముతున్నాము. ఎకరానికి రూ.30వేలు నష్టపోయాం. నష్టపోయిన డబ్బులు ఎవరిస్తారు. పౌరసరఫరాల మంత్రి మనోహర్ క్వింటా రూ.300 ఎక్కువ ఇస్తానన్నారు. ఎక్కడ ఇచ్చారు అధికారులు తేమశాతానికి ఇంకా పదిరోజులు ఆరబోయమంటున్నారు. ఎక్కడ ధాన్యం ఆరబోయాలి. పట్టలిచ్చారా, కల్లాలిచ్చారా ఎక్కడ ఆరబోయాలని ప్రశ్నించారు. నేను తెలుగుదేశం కార్యకర్తను ఇప్పుడు రూ. 15 వేలకు అమ్ముకుంటున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టపడి పంట పండించిన రైతులు కూటమి ప్రభుత్వంలో అల్లాడిపోతున్నారనడానికి ఇంతకంటే నిదర్శనం ఎక్కడుంది.

**ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కందుకూరు మునిసిపాలిటీ పరిధిలోని జనార్ధనకాలనీ నివాసి **కోవూరు వెంకటేశ్వర్లు**, తండ్రి **చెంగయ్య** కు చెందిన స్థలం డాక్యుమెంటు పోయినది. **4212/1984 నెంబరు** గల ఇంటి స్థలం **ఒరిజినల్ డాక్యుమెంటు** కందుకూరులో జెరాక్స్ కోసం వెళుతుండగా పోయినది. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
**కోవూరు మాధవరావు**, తండ్రి **వెంకటేశ్వర్లు**,
జనార్ధనకాలనీ, కోవూరు రోడ్డు, కందుకూరు.
సెల్ నెం : **81214 91963**

**CHANGE OF SURNAME**

I, VAKKALAGADDA SAI SOWMYA (Before Marriage) Wife of CHAKKA RAKESH, resident of D.No.11-32-39, Brundavanam Colony, KAVALI Town, SPSR Nellore Dist. A.P. hereby declare that I have changed my Surname as

**CHAKKA SAI SOWMYA**
(After Marriage)
Henceforth, I will be known as
**CHAKKA SAI SOWMYA**